


# రెండు దశాబ్దాలు

## కథ 1990-2009

30 కథలతో రెండు దశాబ్దాల ఉత్తమ కథల సంకలనం



# రెండు దశాబ్దాలు

## కథ 1990-2009

*30 కథలతో రెండు దశాబ్దాల ఉత్తమ కథల సంకలనం*

*


*సంపాదకులు*

**జంపాల చౌదరి**

**ఎ.కె. ప్రభాకర్**

**గుడిపాటి**


*


*కథాసాహితి సంపాదకులు*

**వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్**

కథాసాహితి



# RENDU DASAABDAALU

## KATHA 1990-2009

*Collection of Best Short Stories of Two Decades*

***Released***
**on 21st November 2010 at Hyderabad**
**by**
**Abburi Chayadevi**

*Copies:* 2000

***Writers in this collection***
Vadrevu Chinaveerabhadrudu, Ketu Vishwanatha Reddy, Singamaneni Narayana, Tummeti Raghottama Reddy, Sreeramana, Bammidi Jagadeshwar Rao, Allam Rajaiah, K.N.Y. Patanjali, Mullapudi Subbarao, Allam Seshagirirao, P. Satyavathi, Swamy, Karuna, Dr. V. Chandrasekhararao, R.M. Uma Maheswararao, Nagappagari Sundarraju, Satish Chander, Attada Appalnaidu, Gopini Karunakar, Adepu Lakshmipathi, Toleti Jaganmohanrao, Kuppili Padma, Suresh, Madhurantakam Narendra, Khadeerbabu, Sannapureddi Venkatramireddy, Volga, Peddinti Ashok Kumar, Papineni Sivasankar, & B. Ajayprasad

*Editors*
**Jampala Chowdary**
**A.K. Prabhakar**
**Gudipati**

*Kathasahiti Editors*
Vasireddy Naveen
Papineni Sivasankar

*Publication*
**Kathasahiti**
164, Ravi Colony, Trimulgherry
Secunderabad - 500 015
Ph.: 040-2779 7691

*Cover Paintings*
**Laxman Ale**

*Copies available at*
**Visalandhra Book House,** Bank Street, Hyderabad and its Branches in A.P., **Prajashakti Book House,** Hyderabad and its branches in A.P., **Navodaya Book House,** Kachiguda, Hyderabad, **Navodaya Publishers,** Eluru Road, Vijayawada, **Disa Pusthaka Kendram,** Chikkadpally, Hyderabad, **Telugu Book Shop,** Kachiguda, Hyderabad, **Prabhava,** Pogathota, Nellore.

*Composed & Designed at*
**Akshara Creators,** Mathrusri Apts., Hyderguda, Hyderabad-500029. Ph.:23244088.

*Printed at*
**Kalajyothi Process Pvt. Ltd.** RTC Cross Roads, Hyderabad. Ph.: 27612337, 27654458

₹ **150** $ **25**

# కథాసాహితి ప్రయాణానికి జ్ఞాపికగా...

రెండు దశాబ్దాలు...

అవును ఇరవై సంవత్సరాల ప్రయాణం ఇది.

ఈ పనిని 1991లో ప్రారంభించినప్పుడు నిరాటంకంగా కథ సంకలనాలను తీసుకురావాలనే సంకల్పం ఉన్నా అలా తేగలమనే నమ్మకం మాకుగానీ, సాహితీలోకానికిగానీ అంతగాలేదు. మూణ్ణాళ్ళ ముచ్చటగా కాక, *కథ 1990* నుంచి *కథ 2009* వరకు ఇరవై సంకలనాలను తేగలిగాం. ఇప్పుడైతే ఈ ప్రయాణం ఎన్నటికీ ఆగదనే నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడ్డాయి.

ఇరవై సంవత్సరాల ప్రయాణానికి జ్ఞాపకంగా ఇప్పుడీ సంకలనం. *కథ 1990* నుండి 2009 వచ్చిన సంకలనాలలో ప్రచురించిన 140 మంది కథకుల 272 కథల్లో నుంచి ఎంపిక చేసిన కథలు ఇవి. ఇన్ని కథల నుండి కేవలం ముప్పై కథలను మాత్రమే ఎంపిక చేయవలసి రావడం బాధాకరమే. కానీ తప్పదు కదా! అవకాశం, ఆర్థిక వనరులు ఉంటే మరొక ముప్పై అయినా మంచి కథలు ఉన్నాయి. పాఠకులు, కథకులు ఈ పరిమితిని సహృదయంతో అర్థం చేసుకుని మమ్మల్ని మన్నించగలరన్న నమ్మకం మాకుంది. ఇంత బృహత్తర, కష్టసాధ్యమైన బాధ్యతను అడగ్గానే స్వీకరించి, సుహృద్భావ వాతావరణంలో చర్చలు, పట్టు విడుపులు ప్రదర్శించడం ద్వారా ఈ కథలను ఏకగ్రీవంగా ఎంపిక చేసిన సంపాదకులు శ్రీ జంపాల చౌదరి, శ్రీ ఎ.కె. ప్రభాకర్, శ్రీ గుడిపాటి గార్లకు మనఃపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. నిజానికిది రెండు దశాబ్దాల ఉత్తమ కథల సంకలనం మాత్రమే కాదు. రెండు దశాబ్దాల రాజకీయ, ఆర్థిక, సామాజిక జీవన చిత్రానికి, కథా వికాసానికి ఒక రికార్డు లాంటిది.

ఒకసారి కథాసాహితి సంకలనాల్లో వచ్చిన కథలే అయినా ఈ సంకలనంలోనూ ప్రచురించుకోవడానికి తమ అనుమతి ఇచ్చి సహకరించిన కథా రచయితలందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాం.

గత పదేళ్ళుగా ఈ కథా సంకలనాలకు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లుగానే ఈ బృహత్తర సంకలనానికీ కొంత ఆర్థిక సహాయాన్ని అందించిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) వారికి...

ఈ సంకలనం గురించి చెప్పగానే ఎంతో భరోసానిచ్చి, కొండంత అండగా నిలబడి ముద్రణా సహకారాన్ని అందించిన కళాజ్యోతి ప్రెస్ శ్రీ ఆలపాటి బాపన్నగారికి... కథాసాహితి పక్షాన, పాఠకుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం.



వాసిరెడ్డి నవీన్

ఈ సంకలనం ఇంత అందంగానూ, సాధికారికంగానూ వెలువడ్డంలో మరొక ముఖ్యమైన వ్యక్తి పాత్ర ఉంది. ఈ సంకలనానికి సంపాదక వర్గంలో ఉంటూనే, పేజి డిజైన్ దగ్గర నుంచి ప్రూఫ్ చూడడం వరకు ప్రతి చిన్న విషయాన్ని సహితం ఎంతో శ్రద్ధగా పట్టించుకుంటూ, తానా వారి ద్వారా ఆర్థిక సహకారం అందించడంలో ప్రచురణల కమిటీ ఛైర్ పర్సన్‌గా తన చొరవని చూపించిన శ్రీ జంపాల చౌదరికి ఎన్ని కృతజ్ఞతలు తెలుపుకున్నా తక్కువే.

ఈ సంకలనంలోని కథలకు, ఆయా కథల ప్రచురణప్పుడు వాడిన బొమ్మలనే ఇప్పుడూ వాడుకున్నాం. అలా కుదరనప్పుడు ప్రముఖ చిత్రకారులు వివిధ సందర్భాలకు వేసిన బొమ్మల్లోంచి కథల కనుగుణంగా ఉన్నవాటిని వాడుకున్నాం. వారికీ, ముఖచిత్రానికి తన పెయింటింగ్స్‌ను అందించిన ఏలె లక్ష్మణ్‌కీ కృతజ్ఞతలు.

గత ఇరవై సంకలనాల్లాగే ఈ సంకలనాన్ని ఇంత అందంగా రూపొందించటంలో ఎంతో శ్రద్ధను, ఉత్సాహాన్ని చూపటంతో పాటు ఈ పనిని తనదిగా భావించింది అక్షర సీత.

అడిగిన వెంటనే అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందించే ఆంధ్రభారతి డాట్‌కామ్ శాయిగారికి కృతజ్ఞతలు.

ఈ ఇరవై సంవత్సరాల మా ప్రయాణంలో అనుక్షణం మా వెంట ఉండి మమ్మల్ని ప్రోత్సహించి నడిపించే పెద్దలు కె. శివారెడ్డి, చేకూరి రామారావు, భమిడిపాటి జగన్నాథరావు, అల్లం రాజయ్య, నవోదయ రామ్మోహనరావుగార్లకు ఎన్నటికీ ఋణపడే ఉంటాం.

మా ప్రతి ప్రయత్నాన్నీ ఆదరిస్తున్న పాఠకలోకానికి, కథాప్రియులకు ఈ ప్రయాణం ఇలా కొనసాగించగలమని హామి ఇస్తూ...

కథాసాహితి పక్షాన
***వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్***

### *కథాసాహితి సంపాదకుల పరిచయం*



పాపినేని శివశంకర్

**వాసిరెడ్డి నవీన్** 23 మే 1954న కృష్ణాజిల్లాలో జన్మించారు. 1980 నుంచి 1990 వరకు జనసాహితీ సాంస్కృతిక సమాఖ్య నడుపుతున్న సాహిత్య మాసపత్రిక ప్రజాసాహితికి సంపాదకులుగా ఉన్నారు. 1981లో జనసాహితి ద్వారా వెలువడి, తిరిగి 2008లో డిటిఎల్‌సి ద్వారా పునర్ముద్రింపబడిన *తెలంగాణ పోరాట కథలు*, హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ వారి ***తెలుగుకథ 60-85*** కథా సంకలనాలకు సంపాదకులు. కొన్ని సంవత్సరాల పాటు వివిధ పత్రికల్లో తెలుగు కథల పై వార్షిక సమీక్షలు, కథా సాహిత్యం పై కొన్ని వ్యాసాలు ప్రచురించారు. నివాసం హైదరాబాదు.

**పాపినేని శివశంకర్** 6 నవంబర్ 1953న గుంటూరు జిల్లాలో జన్మించారు. కవిత, కథ, సాహిత్య విమర్శ- ఈ మూడు ప్రక్రియల్లోను రచనలు చేసే శివశంకర్ *కవితా ఓ కవితా!*, *రైతు కవిత*, *విస్తృత కథ*, *వార్షిక కవితా* సంకలనాలకు సహ సంపాదకులు. నాలుగు కవితా సంపుటాలు, మూడు కథా సంపుటాలు, రెండు విమర్శనా గ్రంథాలు రచించారు. నివాసం గుంటూరు.

# ఇరవై ఏళ్ళ కథ

## జంపాల చౌదరి



కథాసాహితి పేర మిత్రులు వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్‌లు ఉత్తమ తెలుగు కథ సంకలనాలు ప్రచురించటం ప్రారంభించి ఇరవై సంవత్సరాలు గడిచాయి. ఏ స్వచ్ఛంద కార్యక్రమమైనా ఇరవైఏళ్ళు నిరాఘాటంగా నిర్వహించటం సామాన్య విషయం కాదు; నిర్వాహకుల దీక్షకు, శ్రమకు మెచ్చుకోదగ్గ దృష్టాంతం ఈ మైలురాయి. ఇది సంతోషించి, సంబరాలు చేసుకోవాల్సిన సమయమే. ఒక్కసారి ఆగి, చేసిన పనిని, చేయవలసిన కార్యక్రమాల్ని సమీక్షించుకోవాల్సిన కాలమే.

ఈ ఇరవయ్యవ వార్షికోత్సవానికి అర్థమైన జ్ఞాపిక గురించి జరిగిన చర్చకు ఆఖరి రూపం ఈ *రెండు దశాబ్దాలు* కథాసంపుటం. ఈ రెండు దశాబ్దాల కథ వార్షిక సంకలనాలలో ప్రచురించిన కథల నుండి 20 ఉత్తమ కథలను ఎంపిక చేసి ఒక ప్రత్యేక సంపుటాన్ని అందించాలని ఈ ప్రయత్నం ప్రారంభించాము. ఇరవై సంకలనాలు మళ్ళీ చదివాక 20 కథల పరిమితి చిన్నదనిపించింది. ముందు 25కు, ఆ పైన 30 వరకూ ఆ సంఖ్య పెరిగింది. ఇంకా పెంచినా బాగుంటుందన్న ఆలోచన వచ్చినా, ప్రచురణ పరిమితులను దృష్టిలో పెట్టుకొని అక్కడే ఆగిపోయాము.

ఏ సంకలనానికయినా కొన్ని పరిమితులు ఉంటాయి. ఈ సంపుటానికి మేము విధించుకొన్న పరిమితులు మూడు: కథ 1990 నుంచి కథ 2009 సంకలనాలలో ప్రచురితమైన కథలు మాత్రమే ఎంపికకు అర్హం. ఒక రచయిత కథలు ఎన్ని అర్హమైనవి ఉన్నా, వాటి నుంచి ఒక్క కథని మాత్రమే ఎన్నిక చేసుకోవాలి. కథల సంఖ్య 30ని మించ కూడదు.

ఈ సంపుటానికి ఎంచుకొన్న కథలే ఈ రెండు దశాబ్దాలలో వచ్చిన ఉత్తమ తెలుగు కథలు అని మేము అనుకోవడం లేదు. గత రెండు దశాబ్దాలలో నాకు బాగా నచ్చిన కథలు కొన్ని, ఏ కారణాల చేతైనా, కథ వార్షిక సంకలనాలకు ఎక్కలేదు. అటువంటి కథలు ఈ సంపుటం లో ఉండే అవకాశమే లేదు. వాటిని పక్కన పెట్టినా, ఈ ఇరవై ఏళ్ళ కథలలో ఈ కథలే ఉత్తమమైనవి అనుకుందామన్నా, పైన చెప్పిన

పరిమితులకు తోడు సంపాదకుల వ్యక్తిగత అభిరుచుల పరిమితుల ప్రభావాన్ని ఉపేక్షించలేము. ముగ్గురు సంఫాదకులలో ఏ ఒక్కరి జాబితాను ఈ కథల జాబితాతో పోల్చినా కొన్ని తేడాలుంటాయి; ఈ సంపుటిలో ఉండవలసినవి అని మేము విడివిడిగా అనుకొన్న కొన్ని కథలు ఈ సమిష్టి జాబితాలో చేరలేదు. ఏ కథా ప్రియుడు 30 కథల జాబితా తయారుచేసినా కొంత తేడా ఉంటుందనే నా నమ్మకం.

నా సహ సంపాదకులతో నాకు పూర్వ ప్రత్యక్ష పరిచయం స్వల్పం. వారి అభిరుచులు, దృక్పథాల గురించి నాకు తెలిసింది తక్కువ. అయినా, ఈ 30 కథల్లోనూ, 10 కథలు మా ముగ్గురి మొదటి జాబితాలలో ఉన్నాయి. ఇంకో పదకొండుమంది కథకులు మా మొదటి జాబితాలలో వేరు వేరు కథలతో ఉన్నారు. మిగతా కథల విషయంలో ముగ్గురమూ భిన్నమైన కథకులను, కథలను మొదట ఎంపిక చేసుకొన్నాము. అన్ని కథల గురించి కూలంకషంగా చర్చించుకోవటం మొదలుబెట్టి, కొన్ని పట్టువిడుపుల తర్వాత 31 దగ్గర కొద్దిసేపు ఆగి, చివరకు ఈ సంకలనంలో తప్పకుండా ఉండవలసినవి అని ముగ్గురమూ ఏకాభిప్రాయానికి వచ్చిన కథలు ఇవి. ఈ ఎంపిక పూర్తిగా కథల సమగ్రస్వరూపంపైనే ఆధారపడింది కాని ఇతర విషయాల జోలికి వెళ్ళలేదు.

ఈ సంపుటం గత రెండు దశాబ్దాల తెలుగు కథల వస్తు, భావ, భాషా, శిల్ప, శైలీ వైవిధ్యాలకు దర్పణం పడుతుంది. నాలుగు తరాల రచయితల కథలు ఈ సంపుటంలో ఉన్నాయి. విస్తృతంగా వ్రాసిన కథకులూ, బహుకొద్ది కథలు వ్రాసినవారూ ఈ సంపుటిలో చోటు చేసుకొన్నారు. వామపక్ష రాజకీయపు కథల నుండి తాత్వికాన్వేషణ వరకూ భిన్నవస్తువులపై కథలున్నాయి. ఈ రెండు దశాబ్దాలలో తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన అనేక ఉద్యమాల, రాజకీయ సాంఘిక పరిస్థితుల ప్రభావం చాలా కథల్లో స్పష్టంగా గోచరిస్తుంది. అదృశ్యమైపోతున్న జీవనవిధానాల దగ్గరనుండి ఇంతకుముందెన్నడూ కనని, వినని నూతన విషయాల వరకూ ఈ కథల్లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నలుచెరగుల నుండి రకరకాల వ్యక్తులు తమతమ మాండలికాల్లో ఈ కథలు వినిపిస్తారు. పురాణ కథల పునర్మథనం దగ్గర నుంచి మ్యాజికల్ రియలిజం వరకూ రకరకాల ప్రక్రియలు కనిపిస్తాయి. నవరసాల అనుభూతులు, ముఖ్యంగా రావిశాస్త్రి కథల్లో శ్రీశ్రీ ఉందని చెప్పిన రసన, ఈ కథలు అందిస్తాయి.

ఎంపిక చేసిన కథలన్నీ ఇంతకు ముందు మళ్ళీమళ్ళీ చదువుకొన్నవే.. *సుజాత, అడుసు నారాయణప్ప, చీకటి* డిబిరిగాడు, *పిలక తిరుగుడు* పువ్వు మాజిస్ట్రేటు, సీఐ, *బంగారు ముురుగు* బామ్మ, *కిందనేల ఉంది* డాక్టరు, ఆమె కుమారుడు, అతడు, తాయమ్మ వంటి ఎన్నో వెంటాడే పాత్రలు ఈ కథల్లో ఉన్నాయి. జీవన వాస్తవాలపై, మానవప్రవృత్తిపై మనకున్న అభిప్రాయాల మూలాలను ప్రశ్నిస్తాయి కొన్ని కథలు. మనుషుల మనుగడపై మారుతున్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల ప్రభావాల్ని చిత్రీకరిస్తాయి మరికొన్ని కథలు.

*కథ* 10వ వార్షిక సందర్భంగా, సమకాలీన చరిత్రకు ఈ సంకలనాలు అద్దం పడుతున్నాయని అన్నాను (కథ-99). అయితే, ఈ సంపుటిలోని కొన్ని కథలు ఆ బేరీజుకి లొంగవు. అతడు, జాడ, టైటానిక్ వంటి కథలు 90వ దశకంలోనే రావటానికి వీలుంది. *సాలభంజిక, కింద నేల ఉంది* వంటి కథలు 2000 దశకంలోనే రాగలవు. కానీ, *బంగారు ముురుగు, చీకటి, మాయిముంత, అస్తిత్వానికి అటూ ఇటూ* వంటి కథలకు ఈ కాలస్పృహ లేదు. ఆ కథలు ముప్పై ఏళ్ళ క్రితమైనా లేక 2010లో అయినా వ్రాసి ఉండవచ్చు.

జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ కథలన్నింటిలో కనిపించే సామ్యం, సన్నివేశ చిత్రీకరణలో, పాత్రీకరణలో ఈ కథకుల నేర్పు. అర్థరాత్రిపూట పిట్టల వేటైనా, పురిటినెప్పులు పడుతున్న గేదెను బ్రతికించుకోవా

లన్న ప్రయత్నమైనా, తమకు ప్రియమైన నాయకుణ్ణి కోల్పోయి కుతకుత ఉడుకుతున్న పట్టణ వాతావరణమైనా, కాశీలో నిమజ్జన వ్యాపారం సాగించే పాండా సత్రమైనా, బసివిని చేస్తున్న గేరిలో పిల్లల సందడి ఐనా, ఏదైనా కానీ, ఉత్తమ చిత్రకారుడు అనేక వన్నెలతో చిత్రించిన చిత్రాల్లా సజీవంగా ఈ పాత్రలు, వారి జీవన స్థితిగతుల నేపథ్యం కళ్ళకుగట్టేలా, మనస్సుపై బలంగా ముద్రపడేలా చిత్రీకరించారు ఈ రచయితలు.

ఈ కథల్లో చాలావరకూ పరిమాణంలో పెద్దవి కావటం కూడా గమనించదగ్గ విశేషమే. ఇంత పెద్దవి కాకపోతే ఈ కథలు ఇంత బలంగా ముద్ర వేయగలిగేవా అన్నది ఆలోచించవలసిన ప్రశ్న. అదే నిజమైతే ఇంతింత పెద్ద కథల్ని ఎవరైనా వ్రాస్తే ప్రచురించే అవకాశాలు ఇప్పుడు ఉన్నాయా? లేకపోతే ఇలాంటి కథలు ఇంకా వచ్చే అవకాశం తగ్గిపోతుందా లేక ఇప్పటికే పూర్తిగా మృగ్యమయిపోయిందా అన్నవి కూడా ఆలోచించవలసిన విషయాలే.

ఆందోళన కలిగించే ఇంకో విషయమేమిటంటే, ఈ సంపుటిలో కథల్లో మూడింట రెండొంతులు (20 కథలు) మొదటి దశకం నుంచి వచ్చాయి. రెండో దశకంనుంచి పదే కథలు. 2000 దశకంలో ఐదు వార్షిక సంకలనాల నుంచి ఒక్క కథ కూడా ఈ సంపుటి కెక్కలేదు. ఇది సంపాదకుల దృక్పథాన్ని సూచిస్తుందా లేక తెలుగు కథాప్రపంచంలో ఏర్పడుతున్న మాంద్యాన్ని సూచిస్తుందా అన్నది ఆలోచించ వలసిన విషయం. ఒకవేళ రెండోదే నిజమైతే దానికి నివారణ మార్గాలను కనుగొనాల్సిన బాధ్యత కథాభిమానులందరి పైనా ఉంది.

ఈ సంపుటికి కథలు ఎన్నుకొనే ప్రయత్నంలో ఈ 20 కథ సంకలనాలలో 140మంది కథకులు రచించిన 272 కథలనూ శ్రద్ధగా పలుమార్లు చదివితే నాకు తోచిన కొన్ని విషయాలను ప్రస్తావిస్తాను. ఏ సంకలనానికి ఆ సంకలనం విడిగా చదివినప్పుడు కథల్లో చాలావరకు మంచి కథలుగానే అనిపించినా, అన్ని కథలూ ఒక్కసారే చదివినప్పుడు కొన్ని ధోరణులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

కథల్లో, ముఖ్యంగా ఈ దశాబ్దపు కథల్లో, వస్తువైవిధ్యం బాగా తగ్గిపోతోంది. కొన్ని వస్తువులు ప్రతి సంకలనంలోనూ మళ్ళీమళ్ళీ దర్శనమిస్తున్నాయి. పంటలు పండక అప్పులపాలైన రైతు కథ, ఆధునికీకరణ వల్ల పనులుపోయిన వృత్తిపనివారి కథ, కంపెనీ మూతపడి ఇబ్బందులు పడుతున్న కార్మికుని/ఉద్యోగస్తుని కథ, పిల్లలకు భారమైన ముసలివాళ్ళ కథ, 'వాడి' చేత మోసపోయిన వాళ్ళ కథ, బలవంతంగా వలస వెళ్ళిన కథ, దాదాపు ప్రతిసంపుటంలోనూ కనిపిస్తున్నాయి. ఒకోసారి ఒక రచయిత అదే వస్తువుని మళ్ళీ మళ్ళీ రాయటమూ కనిపిస్తుంది.

ఈ సంకలనాల్లోఉన్న కథల్లో చాలావాటిలో ప్రధానంగా కనిపిస్తున్నవి రెండే రసాలు: విషాదం, బీభత్సం. ముప్పై ఏళ్ళుగా తెలుగుదేశానికి దూరంగా నివసిస్తున్న వాడిగా అడుగుతున్నాను. తెలుగు జీవితాలలో మిగతా రసాలన్నీ ఉడిగిపోయాయా? లేక ఆ రసాలు కథావస్తువులుగా మలుచుకొనే నైపుణ్యం కరువైందా? ఆ రసాలు కథకు అవసరం లేదని సమిష్టిగా నిర్ణయించుకొన్నామా? లేక కథ సంపాదకులు విషాద, బీభత్స ప్రధాన కథలనే ఎంపిక చేస్తున్నారా? కథలు ఇలాగే కొనసాగితే తెలుగు కథకు పాఠకులు మిగులుతారా?

కథల్లో వస్తువైవిధ్యం లేనట్టే, శిల్ప వైవిధ్యమూ తక్కువగానే కనిపిస్తుంది. తొలినాళ్ళలోనే తెలుగు కథను పరిపుష్టం చేసిన తాత్వికత, మార్మికత దాదాపు మృగ్యమైపోయాయి. సింగిల్ పాయింట్ కథలు ఎక్కువై పోయాయి. మళ్ళీ మళ్ళీ చదువుకొని కొత్త పొరలను పక్కకు తీసి కొత్త అందాలు, కొత్త విశేషాలు గమనించి, కొత్త ఆలోచనలు, అనుభూతులు పొందే అవకాశాలిచ్చే కథలు బాగా తక్కువ.

పాఠకుణ్ణి రచయితలు తక్కువగా అంచనా వేస్తున్నారని అనిపిస్తుంది. చాలా కథలు సెంటిమెంటు, నోస్టాల్జియాల చుట్టూ తిరుగుతున్నాయి. ఆర్థికసంబంధాలపై పెడుతున్న దృష్టి, మనస్తత్వ విశ్లేషణపై, మానవసంబంధాలపై పెడుతున్నట్టు లేదు. ఒకవేళ పెట్టినా పైపొరలు దాటి శోధిస్తున్నట్లు లేదు. మాయమైపోతున్న పాత గురించి వెతలు చెందటం, గతకాలము మేలు వచ్చుకాలము కంటెన్ అన్నట్లు రచయితలు సూచించటం  అభిలషణీయమా?

నాకు కనిపించిన ఇంకో సమస్య. ఉపరితలాన్ని మాత్రమే స్పృశిస్తున్న వార్తాకథానాలు లేక వ్యాసాలు కథలుగా చలామణి కావటం. కథలకు నిత్యజీవితమే ఆలంబన ఐనా, కథ వార్తాకథనం స్థాయి మించనప్పుడు కథలు చదవవలసిన అవసరమేముంది? వార్తాపత్రికలు, ఇరవైనాలుగు గంటల న్యూస్ ఛానెళ్ళు చాలా అందుబాటులో ఉన్నాయి కదా? పాత్ర చిత్రణ, శైలి, శిల్పం వంటి విషయాల మీద దృష్టి పెట్టని కథల్ని ప్రోత్సహించటం వల్ల మనం తెలుగు కథావికాసానికి మేలు చేస్తున్నామా, హాని చేస్తున్నామా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది.

సమకాలీన సమస్యను వస్తువుగా తీసుకోవటమొక్కటే మంచి కథ లక్షణం అని మనం భావిస్తున్నామా? సమకాలీన విషయాన్నే చిత్రిస్తున్నా, సార్వకాలీనత, సార్వజనీనత, తాత్వికత లేకుండా గొప్ప కథలు అరుదుగా ఉంటాయని మనం మర్చిపోతున్నామా? శైలీ, శిల్పాలపై దృష్టి పెట్టకపోతే  వస్తువొక్కటే కథని బలోపేతం చేయలేదు, గొప్ప కథ స్థాయికి తీసుకువెళ్ళలేదు.

ఈ రెండు దశాబ్దాలు సంపుటానికి ఎంచుకొన్న కథలు తెలుగులో గొప్ప కథలుగా నిలబడుతాయి అని నేను అనుకోవటానికి కారణం ఈ కథలు పైన చెప్పిన లోపాలను చాలావరకూ అధిగమించాయి. ఈ కథలన్నీ బలమైన వస్తువును తీసుకొని, శైలికీ, శిల్పానికీ తగు ప్రాధాన్యమిచ్చాయి. తరచిచూసిన కొద్దీ కొత్త అంశాలు, అందాలు కనిపిస్తాయి. పాఠకులలో ఆలోచననూ, ఆసక్తినీ రేపెట్టే ఈ కథలు ఔత్సాహిక రచయితలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి అని నేను భావిస్తున్నాను.

ఈ సంపుటానికి సంపాదకత్వం వహించే అవకాశాన్ని ఇచ్చిన కథాసాహితి నిర్వాహకులు, మిత్రులు వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్‌లకూ, సహృదయ వాతావరణంలో కార్యనిర్వహణలో తోడ్పడిన కొత్త మిత్రులు; సహసంపాదకులు ఏ.కె. ప్రభాకర్, గుడిపాటిగార్లకూ నా కృతజ్ఞతలు.

*12 నవంబరు 2010*

---

డాక్టర్ జంపాల చౌదరి 14 జులై 1955న పశ్చిమ గోదావరి జిల్లా చాటపర్రులో జన్మించారు. గుంటూరులో ఎం.బి.బి.ఎస్. చదివిన అనంతరం అమెరికా వెళ్ళి మానసిక వైద్యంలో ఉన్నతవిద్యను అభ్యసించి, ప్రస్తుతం చికాగో మెడికల్ స్కూల్‌లో సైకియాట్రీ ప్రొఫెసర్‌గా, లోవెల్ ఫెడరల్ హెల్త్‌కేర్ సెంటర్‌లో మెంటల్ హెల్త్ సర్వీసెస్‌కి చీఫ్‌గా ఉన్నారు. అమెరికాలోని వివిధ తెలుగు సంఘాలలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యంగా తానా సంస్థలో. దాదాపు 12 సంవత్సరాలు తానా పత్రికకు ముఖ్య సంపాదకులుగాను, 1995, 1999, 2009 తానా సావనీర్‌లకు సంపాదకులుగాను ఉన్నారు. తానా పబ్లికేషన్స్ కమిటీ ఛైర్ పర్సన్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యులుగా పనిచేస్తున్నారు. 2004లో అమెరికాలోని తెలుగువారి కోసం తెలుగునాడి అనే మాసపత్రికను ప్రారంభించి ఐదు సంవత్సరాలపాటు ముఖ్య సంపాదకులుగా ఉన్నారు. భార్య అరుణ, పిల్లలు వేమన, నన్నయలతో చికాగో దగ్గర్లోని మండలైన్‌లో నివాసం ఉంటున్నారు.

---



# ఈ రెండు దశాబ్దాల్లో...


| | | | |
|---|---|---|---|
| 1. | సుజాత | ... వాడ్రేవు చినవీరభద్రుడు | 19 |
| 2. | రెక్కలు | ... కేతు విశ్వనాథరెడ్డి | 31 |
| 3. | అడుసు | ... సింగమనేని నారాయణ | 39 |
| 4. | జాడ | ... తుమ్మేటి రఘోత్తమరెడ్డి | 47 |
| 5. | బంగారు మురుగు | ... శ్రీరమణ | 61 |
| 6. | తెగిన గొళ్ళాలు | ... బమ్మిడి జగదీశ్వరరావు | 71 |
| 7. | అతడు | ... అల్లం రాజయ్య | 83 |
| 8. | పిలక తిరుగుడు పువ్వు | ... కె.ఎన్.వై. పతంజలి | 113 |
| 9. | రెండు నదుల మధ్య | ... ముళ్ళపూడి సుబ్బారావు | 127 |
| 10. | చీకటి | ... అల్లం శేషగిరిరావు | 147 |
| 11. | సూపర్ మామ్ సిండ్రోమ్ | ... పి. సత్యవతి | 165 |
| 12. | తాయమ్మ కథ | ... కరుణ | 171 |
| 13. | నడక | ... స్వామి | 195 |
| 14. | చిట్టచివరి రేడియో నాటకం | ... డా॥ వి. చంద్రశేఖరరావు | 209 |
| 15. | మొగుడూ పెళ్ళాల ప్రేమకథ | ... ఆర్.ఎమ్. ఉమామహేశ్వరరావు | 217 |
| 16. | నడిమింటి బోడెక్క బసివిరాలయ్యేద | ... నాగప్పగారి సుందర్‌రాజు | 229 |
| 17. | సిగ్గు | ... సతీష్‌చందర్ | 239 |
| 18. | క్షతగాత్ర గానం | ... అట్టాడ అప్పల్నాయుడు | 251 |
| 19. | భారతం బొమ్మలు | ... గోపిని కరుణాకర్ | 265 |
| 20. | విధ్వంస దృశ్యం | ... ఆడెపు లక్ష్మీపతి | 277 |
| 21. | కప్పడాలు | ... తోలేటి జగన్మోహనరావు | 289 |
| 22. | సాలభంజిక | ... కుప్పిలి పద్మ | 299 |
| 23. | టైటానిక్ | ... సురేష్ | 315 |
| 24. | అస్తిత్వానికి అటూ... ఇటూ... | ... మధురాంతకం నరేంద్ర | 331 |
| 25. | కింద నేల ఉంది | ... మహమ్మద్ ఖదీర్‌బాబు | 345 |
| 26. | వీరనారి | ... సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి | 367 |
| 27. | మృణ్మయనాదం | ... ఓల్గా | 377 |
| 28. | మాయిముంత | ... పెద్దింటి అశోక్‌కుమార్ | 389 |
| 29. | సముద్రం | ... పాపినేని శివశంకర్ | 399 |
| 30. | లోయ | ... బి. అజయ్‌ప్రసాద్ | 407 |
| | కథలు-కథకులు 20 సంకనాల కథల సూచి | | 416 |
| | సంకలనాలు-ఆవిష్కరణలు | | 422 |

# 1 సుజాత

## కాట్రేపు చినవీరభద్రుడు

లాకప్ రూంలో పోలీసులు నా మీద అత్యాచారం జరిపి ఏడాది కావస్తూంది. ఈ రోజు ఇట్లా కిటికీ ప్రక్కన కూచుని బయటి వీధుల్నీ, హారన్ మోతలూ, సైకిళ్ళు, పాదచారులూ, అమ్మకపు బళ్ళూ- వీటితో నిండిన రోడ్లనీ చూస్తుంటే ఆ అనుభవం మళ్ళీ ఒంట్లో వికృతంగా మెదుల్తోంది.

మళ్ళీ అదే వసంత మాసపు ఎండ. ఉదయం తొమ్మిది గంటల వేళ. నీలి గౌనుల చిన్నారులు కాన్వెంటులకి త్వర త్వరగా రిక్షాల్లో సాగిపోతున్న వేళ.

కాళ్ళ



వీధి మలుపులోంచి దిరిసెన చెట్లనీడల్లోంచి రాలిన పచ్చపూల తివాచీని కర్కశంగా తొక్కుకుంటూ వచ్చే పదో నెంబర్ సిటీ బస్సు- దుర్భరమయిన హారన్ కూడా. బయటి దృశ్యంలోనూ, ప్రపంచంలోనూ ఏ మార్పు లేదు. అదే ఆకుల మిలమిల. గాలుల్లో కళకళలాడే ఎండ కిరణాలు. మార్పు లేని అవే కవళికలతో వెయ్యి ముఖాలు.

నా ఒంటి మీద జరిగిన దాడి నా రక్తంలో నా దేహాంత రంగాలన్నిటా మజ్జమజ్జకీ ఇంకి పోయినట్టుగా 'మలిన పూరిత మయిన' భావన. నేను 'అపవిత్రమయ్యా' నని ఎవరన్నా అంటే ఈ రోజు నాకంత కోపం రాదేమో. అనుభవంలోని లోతు అనుభ వించని వాళ్ళే మాటలకి నీడలకి కల్పించి పట్టింపులు పెట్టు కుంటారు. మాటలు ఏం చెప్పగలవు? నా ఒంట్లోని, ఇంకా

పచ్చిగా మండుతున్న ఈ వికారాన్ని అశుభ్రమనీ, అపవిత్రమనీ ఎన్ని మాటలు చెప్పి విశదపరచగలను? ఏడాదిగా నన్ను నేను అనుక్షణం శోధించుకుంటూ నిప్పులాంటి బాధతో ప్రక్షాళనం చేసుకుంటూనే ఉన్నాను. కాని ఏ మేరకి బయటపడగలిగాను?

అమ్మకు కనిపించాలని లేచాను. నేను కనిపిస్తే ఆమె ఆరాటం తగ్గుతుంది. కాని లేచి నిలబడలేక పోయాను. రీలింగ్ సెన్సేషన్ . ఒంట్లో నరాలు జివ్వుమని లాగేయి. ఇక తర్వాత కొంతసేపు మత్తుగా ఉంటుంది. లేచి మంచం మీద పడుకుంటాను. కొన్ని గంటల పాటు మగతగా, నిస్త్రాణగా అలా పడుకుని ఉండాలి. మైండ్ బ్లాంక్‌గా ఉంటుంది. ముందు అంతా తెల్లగా ఉంటుంది. దానిమీద నల్లని, ముదురు ఇటుక రంగు నీడలు పడతాయి. ఇనుప గొళ్ళేల చప్పుడు, తుప్పు వాసన ముక్కుని అద్దేస్తుంది. ఊపిరాడకుండా గొంతు మీద రాతి పిడికిలి బిగించినట్టు ఉంటుంది. తల తిప్పవచ్చు. కాని ఎవరో ఏదో ఆంక్ష పెట్టినట్టుగా కళ్ళు కూడా కదపలేను. లంకలో దబ్బున మిన్ను విరిగి మీద పడ్డట్టు టన్నుల కొద్దీ బరువు నా మీద అకస్మాత్తుగా పడుతుంది. ఒంట్లోంచి పొరల్లో ఎవ్వరో నా ఫ్లెష్‌ని తవ్వి తోడుతున్నట్టుగా ఉంటుంది. దాహం, దాహం... మాటలకి గొంతు పెగలదు. కళ్ళు మూతలు పడతాయి.

"ఏమ్మా, మళ్ళీ ఒంట్లో నలతగా ఉందా,"- ఆ పిలుపు, ఆ వాత్సల్య స్పర్శ అమ్మది. లేచి చూశాను. బయట ఎండ చిక్కబడింది. రోడ్ల మీద రద్దీ తగ్గింది. దిరిసెన చెట్ల నీడలో రెండు కుక్కలు పడుకుని ఉన్నాయి. ఎక్కడో మధ్యాహ్నపు ఎండలో కాకులు ఉండీ ఉండీ కావుమంటున్నాయి.

'డాక్టరుకి కబురు చెయ్యమంటావా? అన్నం తినగలవా? ఈ మధ్య మళ్ళీ ఇలా లేదు. కాస్త చిక్కపడ్డావను కుంటున్నాను, మళ్ళీ ఇదేమిటే అమ్మా," అమ్మ కళ్ళల్లోనూ, కంఠంలోనూ ఆర్ద్రమైన ఆతృత.

"పర్వాలేదమ్మా," అన్నాను. 'ఎందుకమ్మా నీకీ దిగులు,' అనాలనే అన్పిస్తుంది. కానీ అనలేదు. నా అనుభవం మీద నా రెస్పాన్స్, అమ్మ రెస్పాన్స్ ఒకేలా ఎందుకుండాలి? బాధ పెట్టే ప్రతీదీ అమ్మ దృష్టిలో అశుభం, కీడు. అమ్మ కంఠంలోంచి ఆ ఆతృతని చేత్తో తీసి పారెయ్యాలనుంటుంది నాకు. బహుశా నా ఒంట్లోని అస్వస్థతని మంత్రించినట్టుగా మాయం చెయ్యాలనే అమ్మకీ ఉంటుందేమో. ఈ ఇద్దరాడవాళ్ళూ ఈ విషయంలో ఒక్కలానే నిస్సహాయులు.

కింద నుంచి గలగల నవ్వులు. ఈ రోజు చెల్లెలు కాలేజీకి వెళ్ళలేదన్నమాట. తమ్ముడు బాంక్ నుంచి లంచ్‌కి వచ్చే వేళ. "సుభద్ర కాలేజీకి వెళ్ళలేదా అమ్మా!"

'ఈరోజు దానికి పెళ్ళివారు వస్తున్నారు. అది కాలేజీకి వెళ్తే సాయంకాలం ఆలస్యమవుతుందని ఉండి పొమ్మన్నాను. ఉండు దానికీ, నీకూ అన్నం ఒడ్డిస్తాను, కిందికి రా." అమ్మ వెంటనే వెళ్ళలేదు. కొన్ని క్షణాలు ఆగింది. ఆమె ఏదో చెప్పాలనుకుంది. ఏం చెప్పాలనుకుందో నేను గ్రహించలేనా? పెళ్ళివారు వస్తున్న మాటే ఇంతదాకా నాకు తెలియదే. కాని దానికి వాళ్ళకున్న కారణాలు వేరు. నా కారణాలు వేరు. నా ఆలోచనల్లో కాని, మానసికంగా కాని నాకు ఏ అపసవ్యతా లేదు. నా అనుభవాలు ఎంత అపసవ్యమయినవి అయినా నా ప్రవృత్తికి అపసవ్యత రాలేదు. కాని సాయంకాలం పెళ్ళిచూపుల తతంగమంతా సవ్యంగా ఉంటుందని నేను సరిపెట్టుకోగలనా?

కిందకి వెళ్ళాను. డైనింగ్‌టేబుల్ దగ్గర తమ్ముడు కూడా ఉన్నాడు. సాధారణంగా వాడు ఉదయం భోంచేసి బాంక్‌కి వెళ్తాడు. వీధి మలుపు తిరిగితేనే ఆంధ్రా బ్యాంక్ బ్రాంచి. మధ్యాహ్నపు వేళ లంచ్ అవర్‌లో ఇంటికి వచ్చేసి విశ్రాంతిగా కూచుని మళ్ళీ వెడతాడు. ఈ కాసేపూ బాంక్‌లోనే కూచోరాదా అంటే 'ఇక్కడ ఉన్న చల్లదనం అక్కడ ఎలా ఉంటుంది?' అంటాడు. సాయంకాలం అయిదు కాగానే ఇంటికి వచ్చేస్తాడు. వెళ్తే, వాడూ మరదలూ ముందే ప్రోగ్రాం పెట్టుకుని, సినిమాకో షికారుకో వెళ్తారు.

లేకపోతే ఇంట్లోనే గడుపుతారు. స్నేహితులు లేకపోలేదు. కానీ వాళ్ళతో చాలా ఖచ్చితంగా, కాలిక్యులేటెడ్‌గా ఉంటాడు. తమకీ, తమ పిల్లవాడికీ అయ్యే ఖర్చు మేరకి తను ఇంట్లో చెల్లిస్తాడు. తక్కిన దాంట్లో తమ అవసరాలకి పోను మిగిలింది ఫిక్స్‌డ్ డిపాజిట్‌కి వెళ్తుంది. మరదలు మునిసిపల్ స్కూల్లో టీచర్. మున్సిపాల్టీకి అతని కాంట్రాక్టులు బాగా అచ్చివొచ్చాయి. నాన్నా, అతనూ ఒకళ్ళకొకళ్ళు బాగా 'కావలసిన వాళ్ళు'. కాని నాన్న అతన్ని 'ఎక్కడ ఉంచాలో అక్కడే ఉంచానంటాడు. ఆ అమ్మాయి శ్రావ్యంగా పాడుతుంది. కాని నేను ఆమె పాటలు విన్నది తమ్ముడి పెళ్ళయిన కొత్తల్లోనే. ఆమెకి మూడు నెలలకుగాని ఒకసారి జీతం రాదు. ఆ విషయంలో 'ఎవరూ ఏమీ చేయలేరట.' అందుకని ఆమె రోజుకొకసారి మున్సిపల్ యాజమాన్యాన్ని ఆడిపోసుకోకుండా ఉండలేదు. ప్రతి రెండవ శుక్రవారం ఆమె విధిగా క్యాజువల్ లీవ్ పెడుతుంది. ఆ విధంగా ఆ రోజూ, ఆ తర్వాత రోజులూ ఆమె పుట్టింటి దగ్గర గడిపి వస్తుంది. ఇందులో తల్లిదండ్రుల పట్ల ప్రేమ కొంతానూ, పుట్టింటి మీద తనకున్న 'న్యాయమైన' ఇప్పుడు 'చట్టబద్ధమైన' హక్కు కొంతానూ.

మా మరదలూ, చెల్లెలూ సాధారణంగా మధ్యాహ్న భోజనం కారియర్ తీసుకునే వెళ్తారు. నాన్నకి పన్నెండు గంటల వేళ అటెండర్ వచ్చి కారియర్ తీసుకుని ఆఫీసుకి పట్టుకెళ్తారు. రాత్రి భోజనం మటుకు అందరం కలిసే చేస్తాం. ఎంత ముఖ్యమైన వ్యవహారాలు ఉన్నా నాన్న రాత్రి టీవీలో హిందీ వార్తలు వచ్చేటప్పటికల్లా ఇంట్లో ఉంటాడు. రాత్రి ఇంటికి వచ్చి పొద్దున్న ఆఫీసుకి వెళ్ళేదాకా ఇంటి దగ్గరికి ఎవర్నీ కలుసుకోడానికి అనుమతించడు.

అమ్మ అన్నం వడ్డించింది. సుభద్ర ఒన్ డే క్రికెట్ మాచ్ గురించి తమ్ముడితో వాదన పడుతోంది. "ఈసారి ఒన్ డేకి మనవాళ్ళు ఎవర్ని కెప్టెన్‌గా పంపుతారు?" తమ్ముడు కపిల్‌దేవ్‌ని సమర్థిస్తాడు. చెల్లెలికి రవిశాస్త్రి అంటే ఇష్టం. "అక్కా, నువ్వు చెప్పు," అంది సుభద్ర మధ్యలో నా వైపు తిరిగి. నేను నవ్వి ఊరుకున్నాను. క్రికెట్ చాలా ఎక్సైటింగ్. కాని ఎంత ఫూలిష్ గేమ్. "నేను అంత ఎక్కువగా ఫాలో కావడం లేదు. నీకే బాగా తెలుస్తుంది," అన్నాను దానితో. తమ్ముడు నాకేసి విచారంగా చూసాడు. ఆ మాట నేను విచారంగా అన్నది కాదు. నిజంగానే కొంతకాలం గడిచేకొద్దీ ఇలాంటి వాటిపట్ల ఆసక్తి తగ్గాలి మనుషుల్లో. కాని ఆ సంగతి వాళ్ళకి ఎలా తెలియ చెయ్యగలను? నిజంగా చూస్తే నేను క్రికెట్‌ని తీసు కున్నంత సీరియస్‌గా వాళ్ళెప్పుడూ తీసుకుని ఉండరు. ఆ చిన్నపిల్లలిద్దరూ వాదనలో పడిపోయారు. నేను లేచి వాష్ బేసిన్ వైపు నడుస్తుండగా మధ్యలో వాదన చటుక్కున ఆపి తమ్ముడు అడిగాడు.

"అక్కా, సాయంకాలం నీ ప్రోగ్రాం ఏమిటి?"

ఆశ్చర్యపోయాన్నేను. అదేం ప్రశ్న. ఏ రోజన్నా, ఏ సాయంకాలమన్నా నాకో ప్రోగ్రామంటూ ఉందా? ఈ ఇంట్లో అందరికీ ఖచ్చితమైన టైం టేబుల్ ఉంది అమ్మతో సహా. కాని కాలంతో నిమిత్తం లేకుండా ఉన్నదాన్ని నేనే. అయినా ఇప్పుడు ఈ ప్రశ్న తమ్ముడి నుంచి.

ఎవ్వరూ మాట్లాడలేదు. సగమొస్తూ వంటింట్లోంచి ఆగిన అమ్మ అడుగుల నిశ్శబ్దం వెనక కూడా ఒక ప్రతీక్ష ఉంది.

నాప్‌కిన్‌తో చేతులు తుడుచుకుంటూ చెప్పాను.

"ఇవాళ శుక్రవారం కదా. ప్రోగ్రెసివ్ ఫోరం వాళ్ళ నెలసరి మీటింగ్ ఇవాళ. ఎప్పటినుంచో నన్ను రమ్మని అడుగుతున్నారు. ఇవాళ వెళ్దామనుకుంటున్నాను. చాలా రోజులయింది కదా మనుషుల మధ్యకి వెళ్ళి."

అందరి మొహాల్లో ఏదో రిలీఫ్. నిజంగా ఉందో, లేక ఇదంతా నేను ఊహించుకుంటున్నదో.

# రెక్కలు

## 2

## కేతు విశ్వనాథరెడ్డి

ఆ ముగ్గురూ ఖాకీ దుస్తుల్లో ఉన్న ఆడపిల్లలని తెలుస్తూనే ఉంది, వాళ్ళ ఎత్తుల్ని బట్టి, కదలికల్ని బట్టీ, పోలీసు స్టేషన్ ముందు ముసలి కానిస్టేబుల్‌తో మాట్లాడుతూ ఆ ముగ్గురూ అటూ ఇటూ చూస్తూ నిల్చున్నారు. వాళ్ళకు దగ్గరలోనే మూడు బ్యాగులున్నాయి. మాకులాగే వాళ్ళకు కూడా ఎలక్షన్ డ్యూటీ పడినట్లుంది. మా రూటు లారీ ఆగీ ఆగగానే ఆ ముగ్గురాడపిల్లలూ బ్యాగులు పుచ్చుకొని లారీ వెనకవైపు నుల్చున్నారు. ఇరవై, ఇరవై అయిదేండ్లలోపు వయసుండవచ్చు. ఇంట్లో ఉన్న మా పెద్దమ్మాయి కన్నా పెద్దవాళ్ళై ఉండరు. ఆ ముగ్గురి వయసులకూ అటూ ఇటూ వయసులున్న నా కూతుళ్ళు చెయ్యలేని పని వీళ్ళు చేస్తున్నారు. ముచ్చటేసింది. కానీ ఈ రకం డ్యూటీలో గొడవలేవయినా ఎదురయితే పాపం? భయమేసింది. ఆడపిల్లల తండ్రిగా శంకించడం, కీడెంచడం, భయపడ్డం అలవాటయ్యాయి.

ఆంజనేయులు



లారీ వెనుక తలుపు కుడిపక్క, మూలగా బాడీని అనుకొని వాళ్ళను చూస్తూ ఆలోచనల్లో పడ్డాను. ఆ ముగ్గురిలో ముందు నిలబడిఉన్న అమ్మాయి తల ఎత్తి నన్ను చూస్తూ తన స్నేహితురాళ్లతో అంది.

“ఎట్లాగే.... లారీ వెనక డోరు తియ్యమందాం.”

తీస్తేనే మంచిదని నాకూ అనిపించింది. లారీలో వాళ్ళను చూశాను. పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు చర్చల్లో మునిగి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=488**